**పత్రికాప్రకటన** **కాకినాడ, జూలై 5, 2019.**

బాలల హక్కుల పరిరక్షణకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి, వారికి అన్ని విధాలా ఆదుకోవాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి ఆదేశించారు.

శుక్రవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన జిల్లా బాలల పరిరక్షణా కమిటీ మరియు జిల్లా స్థాయి కన్వర్జెన్సీ మీటింగ్ లో జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి పాల్గొని బాల్య వివాహాలు, బాలల పై అత్యాచారాలు, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా, వీధి బాలలు, బిక్షాటన నిరోధం, బాలల భ్రూణ హత్యలు అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటి నిరోధానికి చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు ధైర్యంగా బయటికి వచ్చి తెలియజేయాలన్నారు. జిల్లాలో జనవరి నుండి 106 బాల్య వివాహాలు నిలుపుదల చేయడం జరిగిందని, బాల్య వివాహాల వల్ల వచ్చే అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు. 1098 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా వచ్చిన ఫోన్ కాల్స్ ను రిసీవ్ చేసుకుని, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యల వివరాలు తెలియజేయాలన్నారు. గ్రామాలలో ఎక్కువ బాల్య వివాహాలు, బాల కార్మికులు వుంటే అక్కడ దృష్టి పెట్టి వాటి నిరోధానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో బాల కార్మికులు 50, బాల యాచకులు 85 మందిని గుర్తించారని, చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబరు 1098 డిస్ ప్లే ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. వచ్చే సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు సంబంధిత అంశాలపై పరిశీలన చేసి వివరాలు సమర్పించాలని కలక్టర్ ఆదేశించారు. హాస్టల్స్ లో పారిశుద్యానికి ప్రాధాన్యతనివ్వాలని, అవసరం మేరకు విశ్లేషణ చేసి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. బాలలకు సంబంధించి ఈ అంశాలు ఎక్కడ ఎక్కువ జరుగుతున్నాయో గుర్తించి, బ్లాక్ స్పాట్స్ పెట్టి, వాటి నిరోధాని ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ సెక్రటరీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నా సమాచారం ఇవ్వడానికి ముందుకు రావడం లేదని, స్ధానిక యువతను ప్రోత్సహించి, వారికి అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్ధులకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆయన తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్ పర్సన్ బి.పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసిన వారికి పడే శిక్షల గురించి ప్రచారం చేయాలన్నారు. మండల స్ధాయిలో రెస్క్యూ టీమ్స్ ఏర్పాటు చేసి, వీధి బాలలు, బాల కార్మికులను గుర్తించి, బాల సదనాల్లో ఉంచడానికి తగు ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి., అదనాన్ నయీమ్ అస్మి, జాయింట్ కలక్టర్ లక్ష్మిశ , రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ, జేసి-2 సిహెచ్.సత్తిబాబు, జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం పిడి సుఖజీవన్ బాబు, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, రాజమహేంద్రవరం కె.సుధాకర్, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ కె.శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డా. టి.రమేష్ కిషోర్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ రమేష్, స్వచ్ఛంద సంస్ధలు తదితరులు పాల్గొన్నారు .

( సమాచార శాఖ చే జారీ )